క్లుప్తంగా

గ్రామాభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి



చేబ్రోలు: ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలని చేబ్రోలు మండల పరిషత్ అధ్యక్షురాలు కొక్కిలగడ్డ సాహితి అన్నారు. చేబ్రోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఎంపీడీవో కె జ్యోతి, జీడీసీఎంఎస్ డైరెక్టర్ కుర్రా పాములు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచ్‌లు, వీఆర్వోలు, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ రేడియో దినోత్సవం



లక్ష్మీపురం: టీవీలు, ఇంటర్నెట్‌లకు ప్రజలు ఎంత అలవాటు పడినప్పటికీ అర్థవంతమైన, ఆరోగ్యవంతమైన బాషా వినియోగానికి, భావాల ప్రసారానికి రేడియో ఎంతో ఉపయోగపడే మాధ్యమంగా ఇప్పటికీ కొనసాగుతుండటం గొప్ప విషయమని అవగాహన సంస్థ సభ్యులు కొనియాడారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో మంగళవారం 'మనమూ పాడుదాం రండి' బృంద సభ్యుల ఆధ్వర్యంలో ప్రపంచ రేడియో దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ నాటక రచయిత కావూరి సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో నేటికీ ఆకాశవాణి 23 భాషల్లో 179 మాండలికాల్లో ప్రసారాన్ని కొనసాగిస్తుందన్నారు. ప్రముఖ మాధ్యమాల విశ్లేషకులు వి.వి.రావ్ మాట్లాడుతూ ఆకాశవాణి వార్తలు చదువుతున్నది అద్దంకి మన్నార్, ప్రాంతీయ వార్తలు చదువుతున్నది సురమౌళి అన్న మాటలు ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. ఇలా ఎన్నో గొంతులను పాతతరం వారు మర్చిపోలేరన్నారు. ఎప్పటికీ అద్భుతమైన, అనువైన వినోద, సమాచార సాధనంగా రేడియో నిలిచిపోతుందన్నారు. కార్యక్రమంలో గాయకుడు సాయిబాబు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



గుంటూరు ఎడ్యుకేషన్: విద్యార్థులు క్రీడా రంగంలో రాణించాలని జేసీ లా కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ సుధాకర్ బాబు పేర్కొన్నారు. వివిధ క్రీడా పోటీల్లో రాణించిన బాపట్లలోని నరాలశెట్టివారిపాలెం నివాసి అయిన మాజీ సైనికుడు, జేసీ కళాశాలలో న్యాయ విద్యనభ్యసిస్తున్న రెడ్డి శ్రీనివాస వర ప్రసాద్‌ను మంగళవారం కళాశాలలో అభినందించారు. ఈ సందర్భంగా సుధాకర్ బాబు మాట్లాడుతూ గతనెల 6,7వ తేదీల్లో వైజాగ్‌లోని రైల్వే క్రీడా మైదానంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడల్లో భాగంగా షాట్‌పుట్, డిస్క్‌త్రోలో రెండు రజత పతకాలతో పాటు ఈనెల 8 నుంచి 11 వరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన జాతీయ క్రీడాకారుల చాంపియన్‌షిప్‌లో భాగంగా రాష్ట్ర క్రీడాకారుల జట్టు కవాతు ప్రదర్శనలో ద్వితీయ బహుమతి సాధించినట్లు వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు భానుప్రియ, శిరీష, వెంకటస్వామి, రఘురాం పాల్గొన్నారు.

వైద్యవృత్తిని సేవాభావంతో చేపట్టండి

మాక్సిల్లో ఫేషియల్ సర్జన్ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ మహబూబ్



గుంటూరు రూరల్: వైద్య వృత్తి సేవా భావంతో ముడిపడిన వృత్తి అని ప్రతి ఒక్కరికీ ఆరోగ్య భరోసాను కల్పించడం వైద్యుల బాధ్యతని సీనియర్ మాక్సిల్లో ఫేషియల్ సర్జన్ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ మహబూబ్ అన్నారు. మంగళవారం పొత్తూరు గ్రామంలోని కేర్ డెంటల్ మెడికల్ సైన్సెస్ కళాశాలలో అంతర్జాతీయ మాక్సిల్లో ఫేషియల్ సర్జన్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సీపీఆర్ ప్రాముఖ్యతతో పాటు దాని వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. అత్యవసర సమయంలో రోగి ప్రాణాలు కాపాడేందుకు సీపీఆర్ ఎంతో ఉపయోగకరమని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ నఫీజుద్దీన్, కళాశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో పేదోడి కల సాకారం



ఆసరా నమూనా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి ఉమ్మారెడ్డి



సంబరాలలో పాల్గొన్న పొదుపు సంఘాల మహిళలు

- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య
- వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి ఉమ్మారెడ్డితో కలిసి ఆసరా నమూనా చెక్కు అందజేత

పొన్నూరు: పట్టణంలోని ఫంక్షన్ హాల్లో మంగళవారం నిర్వహించిన నాలుగో విడత వైఎస్సార్ ఆసరా సంబరాలు అట్టహాసంగా సాగాయి. వేలాది మంది మహిళలు సంబరాల్లో పాల్గొన్నారు. మునిపల్లె పీఏసీఎస్ చైర్మన్ కోటా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, వైఎస్ఆర్‌సీపీ గుంటూరు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి ఉమ్మారెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోశయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేదల కష్టాలు తొలిగాయని.. ముఖ్యంగా మహిళల ఆర్థికాభివృద్ధికి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఆయనను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వ అమలు చేస్తుందన్నారు. పేదల విద్యాభివృద్ధి కోసం అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెనతో పాటు నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వ బడులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు పొదుపు సంఘాల మహిళలకు ఇచ్చిన రుణమాఫీ హామీకి కట్టుబడి నేటితో సంపూర్ణంగా రుణమాఫీ చేసినట్లు పేర్కొన్నారు. ఉమ్మారెడ్డి వెంకటరమణ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసి ఆశీర్వదించాలని కోరారు. సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందించిన ఏకై క ముఖ్యమంత్రి జగన్ అన్నారు. రాష్ట్ర ప్రజలే ఆయన కుటుంబమని, ఆ కుటుంబం కోసం ఎంతటి ఆర్థిక భారాన్నయినా మోయగలిగే ఏకై క ముఖ్యమంత్రి వైఎస్.జగన్ అన్నారు. అనంతరం మండలంలోని 1,475 పొదుపు సంఘాలలోని 14,450 మంది మహిళలకు నాలుగో విడత ఆసరా పథకం కింద మంజూరైన రూ.13.10 కోట్ల నమూనా చెక్కును గుంటూరు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి ఉమ్మారెడ్డి వెంకటరమణతో కలిసి ఎమ్మెల్యే రోశయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యులు షేక్.సైపుల్లా, ఎంపీపీ భవనం పద్మలీల, ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, వైఎస్ఆర్‌సీపీ పట్టణ, మండల అధ్యక్షులు ఎంఏ మహమ్మద్, రుద్రపాటి ఆదిశేషు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పెరికల కృష్ణమోహన్, నాయకులు బొద్దులూరు రంగారావు, దాసరి నారాయణరావు, మస్తాన్ షరీఫ్, సర్దార్, షేక్ షర్మిల, అనిల్ కుమార్, దేవరకొండ గోపి, షేక్ సుభాని, ఎంపీడీవో రత్నజ్యోతి, తహసీల్దార్ సూర్యనారాయణ సింగ్, డీఆర్డీఏ సిబ్బంది పాల్గొన్నారు.

భవన నిర్మాణాలకు నాణ్యమైన సిమెంట్ వినియోగం తప్పనిసరి

భారతి సిమెంట్స్ అసిస్టెంట్ మేనేజర్ పూల సురేష్



డీలర్‌కు బీమా బాండ్ అందజేస్తున్న భారతి సిమెంట్స్ అసిస్టెంట్ మేనేజర్ పూల సురేష్

పెదకాకాని: భవన నిర్మాణాలు శాశ్వతమైనవని, నిర్మాణం కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తయారు చేయబడిన నాణ్యమైన సిమెంట్ ఎంచుకోవాలని భారతి సిమెంట్స్ అసిస్టెంట్ మేనేజర్(మార్కెటింగ్) పూల సురేష్, సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ ఎస్ భవానీశంకర్ సూచించారు. నంబూరులో మంగళవారం రాత్రి చార్మి ఎంటర్‌ప్రైజెస్ సహకారంతో భారతి సిమెంట్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ మేస్త్రీలు, కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ అధునాతన పరిజ్ఞానంతో భారతి సిమెంట్ తయారవుతుందన్నారు. కట్టడాలు పూర్తి నాణ్యతతో దీర్ఘకాలం మన్నేందుకు దోహదపడుతుందన్నారు. సిమెంట్ తయారీకి నాణ్యమైన ముడి పదార్థాలను తమ కంపెనీ ఎంచుకుంటుందని తెలిపారు. భవానీ శంకర్ మాట్లాడుతూ భారతీ సిమెంట్ వినియోగించి కాంక్రీటుతో వేసిన శ్లాబులను ఏడు రోజుల అనంతరం తమ కంపెనీ ప్రతినిధులు వచ్చి నాణ్యతా పరీక్షలు చేసి భారతి సిమెంట్ నాణ్యతను భవన నిర్మాణ మేస్త్రీ లు, యజమానులకు వివరిస్తామన్నారు. మేస్త్రీల సందేహాలను నివృత్తి చేశారు. సదస్సుకు హాజరైన మేస్త్రీలు, కార్మికులకు రూ.లక్ష చొప్పున బీమా సదుపాయం కల్పించి బాండ్లను అందజేశారు.

నేడు బజరంగ్ నేత్రజ్యోతి కళ్లజోళ్ల పంపిణీ



రోగులతో బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అంబటి మురళీకృష్ణ

పెదకాకాని: ఈ నెల 4న నంబూరు గ్రామంలో నేత్రజ్యోతి శిబిరం ద్వారా వైద్య పరీక్షలు చేసి 849 మందికి కళ్లజోళ్లు అవసరమని గుర్తించారని బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అంబటి మురళీకృష్ణ తెలిపారు. వారందరికీ బుధవారం కళ్లజోళ్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకూ నంబూరు గ్రామంలో కళ్లజోళ్లు పంపిణీ చేస్తామని తెలిపారు. వ్యక్తిగత కళ్లజోళ్లకు అందుబాటులో ఉండి తమ కళ్లజోళ్లను పొందాలని అంబటి మురళీకృష్ణ కోరారు.

పదిమందికి యాంజియోగ్రామ్ ...

పెదకాకాని గ్రామంలో ఈ నెల 11,12 తేదీల్లో బజరంగ్ సంక్షేమ సంగమం వైద్య శిబిరంలో మీగుండె పదిలం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండె సంబంధిత వైద్య పరీక్షల్లో యాంజియోగ్రామ్ పరీక్ష అవసరమైన 18 మంది పేషెంట్లను గుర్తించారు. వారిలో మొదటి విడతగా 10 మందిని చికిత్స నిమిత్తం మంగళవారం ప్రత్యేక బస్సులో విజయవాడ మెడ్ స్టార్ ఆసుపత్రికి తరలించారు. వారిలో ఇద్దరికి స్టంట్స్, ఇద్దరికి బైపాస్ సర్జరీ అవశ్యకత ఉన్నట్లు వైద్యులు ధృవీకరించారు. ఆసుపత్రికి వెళ్ళి బజరంగ్ వ్యవస్థాపకుడు అంబటి మురళీకృష్ణ యాంజియోగ్రామ్‌కు హాజరైన పేషెంట్లను పరామర్శించారు.

పంట నమోదుకు ఈకేవైసీ తప్పనిసరి



మాట్లాడుతున్న ఎంపీపీ పద్మ లీల

పొన్నూరు: వ్యవసాయ సంబంధిత రుణాలు పొందేందుకు రైతులు పంట నమోదుతో పాటు ఈకేవైసీ తప్పకుండా చేయించుకోవాలని ఎంపీపీ భవనం పద్మలీల పేర్కొన్నారు. పట్టణంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం మంగళవారం నిర్వహించారు. పొన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి.రామకోటేశ్వరి మాట్లాడుతూ రబీ సీజన్‌కు ఈ నెల 15తో పంట నమోదు ప్రక్రియ ముగియనుందని రైతులు త్వరపడాలని సూచించారు. పంట నమోదు వివరాలు సామాజిక తనిఖీ కోసం రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు బొద్దులూరి రంగారావు, మండల చైర్మన్ ఎల్.పిచ్చిరెడ్డి, వ్యవసాయ అధికారి వెంకటరామయ్య, రైతులు నన్నపనేని వెంకటసుబ్బారావు, సుంకర హనుమారెడ్డి, పుప్పాల శివశంకరరావు పాల్గొన్నారు.

స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం



హర్షం వ్యక్త చేస్తున్న స్వర్ణకారుల సంఘం

తాడేపల్లిరూరల్: స్వర్ణకారుల సంక్షేమం కోసం స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మంగళగిరి పట్టణానికి చెందిన స్వర్ణకారులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ స్వర్ణకారుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, గుంటూరు జిల్లా స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు పారేపల్లి మహేష్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్ మాట్లాడుతూ స్వర్ణకారులకు ఇప్పటి వరకు పట్టించుకున్న నాథుడే లేరని చెప్పారు. స్వర్ణకారుల బతుకు భద్రం కరువైందని, ఇలాంటి సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నట్లు రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ప్రకటించారని, ఆ ప్రకటనను చేసే తలతో పాటు స్వర్ణకారులు కూడా ఎంతో సంతోషించారని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో స్వర్ణకారుల జీవితాల్లో మార్పు వస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్వర్ణకారులు కొల్లి లక్ష్మీ గిరిధరరావు(గిరి), దామర్ల నారాయణ, మునగపాటి రఘు, మంద్రు సత్యనారాయణ, తిరువీధుల కిరణ్ పాల్గొన్నారు.

వాణిజ్య సంస్థలు లైసెన్సులు కలిగి ఉండాలి

లక్ష్మీపురం: ప్రతి ఒక్క దుకాణం, వాణిజ్య సంస్థల యాజమాన్యం 1988 చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందాలని గుంటూరు జోన్–3 జాయింట్ కమిషనర్ ఎస్.శ్రీనివాసకుమార్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కార్మిక కమిషనర్ ఆదేశాల మేరకు గుంటూరు జోన్–3 జాయింట్ కమిషనర్ ఎస్.శ్రీనివాసకుమార్ ఆయన కార్యాలయంలో మంగళవారం వర్తక, వాణిజ్య సంఘాలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కమిషనర్ శ్రీనివాసకుమార్ మాట్లాడుతూ ఉద్యోగులు కలిగిన, ఉద్యోగులు లేని సొంత వ్యాపారం దుకాణాలు, సంస్థలు తప్పనిసరిగా లైసెన్సు పొందాలన్నారు. ఈనెల 29వ తేదీలోగా లైసెన్సులు పొందాలని సూచించారు. దీనిపై దుకాణ, సంస్థల యాజమాన్యానికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సహాయ కార్మిక కమిషనర్ ఎస్.కె.ఎం.సుభాని, సహాయ కార్మిక అధికారులు, గుంటూరు కిరాణామర్చంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దేవతీ పుల్లారావు, సెక్రటరీ బి.రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

నెలవారీ ఉద్యోగోన్నతులు పునరుద్ధరించాలి

గుంటూరు ఎడ్యుకేషన్: ఉపాధ్యాయులకు నెలవారీ ఉద్యోగోన్నతుల ప్రక్రియను పునరుద్ధరించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.బసవ లింగారావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం పాఠశాల విద్య ఆర్జేడీ బి.లింగేశ్వరరెడ్డిని ఆర్జేడీ కార్యాలయంలో కలిసిన ఏపీటీఎఫ్ నాయకులు ఆయనకు వినతిపత్రం సమర్పించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న అన్ని కేడర్లలోని పోస్టులను అర్హత కలిగిన ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతులు కల్పించడం ద్వారా భర్తీ చేయాలని కోరారు. గ్రేడ్–2 హెచ్ఎం పోస్టులతో పాటు గతేడాది సెప్టెంబర్‌లో జరిగిన ఉద్యోగోన్నతుల కౌన్సెలింగ్‌లో మిగిలిపోయిన ఖాళీలను అర్హత ఉన్న ఎస్జీటీలతో భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్జేడీని కలిసిన వారిలో ఏపీటీఎఫ్ నాయకులు పి. పార్వతి, పి. నాగ శివన్నారాయణ, ఎస్. సత్యనారాయణ మూర్తి, జి.దాస్, పి.శ్రీను, వి. కిషోర్, బాలరాజు తదితరులు ఉన్నారు.

వీరాంజనేయుని సన్నిధిలో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి ఉమ్మారెడ్డి



ఎమ్మెల్యే రోశయ్య, ఎంపీ అభ్యర్థి ఉమ్మారెడ్డికి స్వామివారి చిత్రపటాన్ని బహూకరిస్తున్న ఆలయ సిబ్బంది

పొన్నూరు: పట్టణంలోని శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి, శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో వైఎస్సార్‌సీపీ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి ఉమ్మారెడ్డి వెంకటరమణ, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యలు మంగళవారం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పూజానంతరం ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థిని సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. కార్యక్రమంలో మునిపల్లె పీఏసీఎస్ చైర్మన్ కోటా శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, నాయకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో ఓట్ల గల్లంతుకు టీడీపీ కుట్ర

- ఓటర్లకు తెలియకుండా వారి పేర్లతో తొలగింపునకు దొంగ దరఖాస్తులు
- ఆందోళనలో కోవెలమూడి వైఎస్సార్‌సీపీ శ్రేణులు



ఓట్లు తొలగించాలని దరఖాస్తు చేసిన ఓటర్ల జాబితా

ప్రత్తిపాడు: రానున్న సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా టీడీపీ దొంగాటకు తెరలేపుతోంది. వైఎస్సార్‌సీపీ మద్దతు దారుల ఓట్లు తొలగించేందుకు కుట్రలు పన్నుతోంది. ఓటర్లకు తెలియకుండానే ఓటరు జాబితాలో వారి పేర్ల తొలగింపునకు ఫారం–7 దరఖాస్తు చేస్తూ కుతంత్రాలకు పాల్పడుతోంది. ఒకే గ్రామం నుంచి ఓటర్లకు సంబంధం లేకుండా 70 దరఖాస్తులు రావడంతో స్థానిక వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోనికి వెళితే.. వట్టిచెరుకూరు మండలం కోవెలమూడిలోని 142 పోలింగ్ స్టేషనులో వైఎస్సార్‌సీపీ మద్దతుదారులకు సంబంధించిన సుమారు 30 ఓట్లు, 143 పోలింగ్ స్టేషన్‌లో సుమారు 45 ఓట్లు తొలగింపునకు గుర్తుతెలియని వ్యక్తులు ఫారం–7 కింద పర్మినెంట్ షిఫ్ట్ కారణాన్ని చూపుతూ దరఖాస్తు చేశారు. అర్జీలు తహసీల్దార్ కార్యాలయానికి రావడంతో మంగళవారం ఆయా పోలింగ్ బూత్‌ల బిఎల్‌వోలు సంబంధిత ఓటర్లుకు ఫోన్లు చేశారు. 'మీరు మీ ఓటు తొలగింపునకు దరఖాస్తు చేసుకున్నారా' అని బిఎల్‌వోలు ప్రశ్నించడంతో సదరు ఓటర్లు ఖంగుతిన్నారు. మాకు తెలియకుండా మా ఓట్లు తొలగింపునకు దరఖాస్తు ఎవరు చేశారని బిఎల్‌వోలను ప్రశ్నించారు. ఈ తతంగంపై ఓటర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కావాలనే టీడీపీ నాయకులు ఇలా ఓట్ల తొలగింపుకు కుట్రలు పన్నుతున్నారని, అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై బిఎల్‌వో సురేష్‌ను 'సాక్షి' ప్రశ్నించగా ఓటర్లకు తెలియకుండా వారి పేర్లతో ఓట్లు తొలగించేందుకు కొన్ని దరఖాస్తులు వచ్చాయన్నారు. విచారించేందుకు వారందరినీ బుధవారం తహసీల్దార్ కార్యాలయానికి రమ్మని చెప్పామన్నారు. వారి నుంచి స్టేట్‌మెంట్లు రికార్డు చేస్తామని వెల్లడించారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి తొలి ప్రాధాన్యం

- పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య
- చేబ్రోలులో వైఎస్సార్ ఆసరా నమూనా చెక్కు అందజేత



చేబ్రోలులో మహిళలకు వైఎస్సార్ ఆసరా చెక్కును అందజేస్తున్న కిలారి వెంకట రోశయ్య



సమావేశానికి హాజరైన మహిళలు

చేబ్రోలు: మహిళా సాధికారత, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో మహిళలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అగ్రస్థానం కల్పిస్తున్నారని పొన్నూరు శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండల కేంద్రమైన చేబ్రోలులో బుధవారం నాలుగో విడత వైఎస్సార్ ఆసరా నమూనా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. చేబ్రోలు మండలంలోని 1354 డ్వాక్రా సంఘాలకు చెందిన 13,470 మంది సభ్యులకు వైఎస్సార్ ఆసరా కింద రూ.10.14 కోట్ల నగదు మంజూరైంది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఏదో విధంగా లబ్ధి చేకూర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. కుల, మత, వర్గ, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తున్నట్లు వివరించారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో ఇంటి వద్దకే పథకాలు తీసుకువచ్చినట్లు తెలిపారు. ఆరు లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు వివరించారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌లు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రజలను నిరంతరం మోసం చేస్తున్న వ్యక్తి చంద్రబాబు నాయుడు అని విమర్శించారు. తెలుగుదేశం పరిపాలనలో చంద్రబాబు ఇన్ని సంక్షేమ పథకాలను ఎందుకు అమలు చేయలేకపోయారని ప్రశ్నించారు. డ్వాక్రా మహిళలు ఆలపించిన 'జగనన్న చేసిన బాసరా.. వైఎస్సార్ ఆసరా' పాట ఆకట్టుకుంది. వివిధ గ్రామాలకు చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కొక్కిలగడ్డ సాహితి, జీడీసీఎంఎస్ డైరెక్టర్ కుర్రా పాములు, సొసైటీ అధ్యక్షుడు చందు సాంబశివరావు, ఏపీఎం వి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటి తాగునీటి కనెక్షన్ చెక్ చేయాలి

నగర కమిషనర్ కీర్తి చేకూరి



ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ కీర్తి చేకూరి

నెహ్రూనగర్: ప్రతి ఇంటికి ఉన్న తాగునీటి కనెక్షన్ లను పరిశీలించి, ఎక్కడైనా డ్రైన్ ని క్రాస్ చేస్తూ ఉంటే వెంటనే తొలగించి, డ్రైన్ కి దూరంగా రీ కనెక్షన్ ఇవ్వాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శారదా కాలనీ రిజర్వాయర్లో ఇంటింటి వాటర్ సర్వేకి ప్రత్యేక విధులు కేటాయించబడిన ఏఈలు, డీఈఈలు క్షేత్ర స్థాయిలో చేపట్టాల్సిన సర్వేపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శారదా కాలనీలో వీధుల వారిగా విధులు కేటాయించబడిన ఏఈలు ప్రతి ఇంటికి ఇచ్చిన తాగునీటి కనెక్షన్‌ను పరిశీలించాలని చెప్పారు. ఎక్కడైనా డ్రైన్‌ని క్రాస్ చేస్తూ ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే కనెక్షన్ తొలగించాలని ఆదేశించారు. అనారోగ్యానికి గురైన వారి ఇంటిలో తప్పనిసరిగా క్లోరిన్ శాంపిల్స్ తీసి, వారు వినియోగిస్తున్న నీరు, వాటర్ ట్యాంక్‌లపై సమగ్ర వివరాలు సేకరించాలని సూచించారు. కొన్ని వీధుల్లో రెండు పైప్ లైన్లు ఉన్నాయని, వాటిలో ఒక లైన్‌ని డిస్ కనెక్షన్ చేయాలని చెప్పారు. అనంతరం శారదా కాలనీ, లాంచెస్టర్ రోడ్, ఐపీడీ కాలనీల్లో ప్రజల అనారోగ్య సమస్యల సత్వర పరిష్కారానికి ప్రత్యేకంగా మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. శారదకాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రంలో మంగళవారం చికిత్స తీసుకుంటున్న వారితో మాట్లాడగా వారు గత కొనేళ్లుగా మినరల్ వాటర్ ప్లాంట్ నుంచి తెచ్చుకున్న నీటిని తాగుతున్నామని, ప్రస్తుతం తమకు విరేచనాలు, వాంతులు అవుతున్నాయని మా దృష్టికి తీసుకొచ్చినట్లు వివరించారు. వెంటనే స్పందించిన కమిషనర్ శారదా కాలనీ, ఐపీడీ కాలనీ, సంగడిగుంట ప్రాంతాల్లో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ లను తనిఖీ చేసి, నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రమాణాలు పాటించని వాటి వివరాలతో నివేదిక ఇవ్వాలని ఎంహెచ్ఓని ఆదేశించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజిలోని రీజినల్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరి సివిల్ సర్జన్ బాక్టీరియాలజిస్ట్ నగరంలోని పానీపూరి బండ్లు కూడా నగరంలో ఉత్పన్నమవుతున్న అనారోగ్య సమస్యలకు కారణం అవుతున్నాయని, వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కి లిఖితపూర్వకంగా సూచించారు. స్పందించిన కమిషనర్ శానిటరీ డివిజన్ల వారిగా కార్యదర్శులు, ఇన్‌స్పెక్టర్లు శాంపిల్స్ సేకరించాలని ఆదేశించారు. రోడ్ల పక్కన తినుబండారాల అమ్మకందార్లు కూడా తప్పనిసరిగా ఈగలు వాలకుండా, దుమ్ము పడకకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పర్యటనలో ఎస్ఈ (ఎఫ్ఏసీ) సుందర్‌రామిరెడ్డి, ఈఈ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పసుపు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

పసుపు రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ శివశంకరరావు

తాడేపల్లిరూరల్: దుగ్గిరాల గ్రామంలోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాద బాధిత పసుపు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పసుపు రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ జొన్న శివశంకరరావు డిమాండ్ చేశారు. మంగళవారం దుగ్గిరాల టర్మరిక్ అసోసియేషన్ హాల్‌లో అగ్నిప్రమాద బాధితుల కమిటీ సమావేశం కాజా వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గతనెల 19వ తేదీన కోల్డ్ స్టోరేజ్‌లో అగ్నిప్రమాదం జరిగినా ఇంత వరకు ఎంత స్టాక్ ఉంది, ఎంతమంది రైతులు నష్టపోయారు, బీమా వివరాలు తదితర అంశాలు ఇప్పటి వరకు బయటకు రాకపోవడం విచారకరమని అన్నారు. ప్రస్తుతం పసుపు మార్కెట్ విలువ క్వింటా ధర 11,900 రూపాయలు పలుకుతోందని, ఈ ధర ప్రకారం ఇన్సూరెన్స్ ఇవ్వాలని, ఏదైనా వ్యత్యాసం ఉంటే కోల్డ్ స్టోరేజ్ యజమాని ఇవ్వాలని డిమాండ్ చేశారు. బుధవారం తెనాలి సబ్‌కలెక్టర్ నియమించిన ఎంక్వైరీ కమిటీ చైర్మన్‌ను కలవాలని సమావేశం నిర్ణయించిందని అన్నారు. బాధితుల సంఘం కన్వీనర్ వేములపల్లి వెంకటరామయ్య, ములకా శివ సాంబిరెడ్డి, బాలరాజు, వై. బ్రహ్మేశ్వరరావు, యోగేశ్వరరావు, నాగమల్లేశ్వరరావు, చంద్రశేఖర్, వెంకట అప్పారెడ్డి, అమ్మిరెడ్డి పాల్గొన్నారు.